క్లుప్తంగా

శ్రీనివాసమూర్తికి ఘన నివాళి



తెయూ(డిచ్‌పల్లి): తెయూ తెలుగు ప్రొఫెసర్ బాల శ్రీనివాసమూర్తికి తెయూ సిబ్బంది ఘన నివాళులు అర్పించారు. తెయూ ఆర్ట్స్‌అండ్ సైన్స్ కాలేజీలో మంగళవారం ఆయన చిత్ర పటానికి పూలు సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం రిజిస్ట్రార్ యాదగిరితో పాటు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సీహెచ్‌ఆరతి, వివిధ విభాగాల అధ్యాపకులు, నాన్ టీచింగ్ సిబ్బంది తదితరులు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు.

వీవోఏల వినూత్న నిరసన



సిరికొండ: మండల కేంద్రంలోని స్త్రీశక్తి కార్యాలయంలో మంగళవారం వీవోఏలు చెవిలో పువ్వులు పెట్టుకొని వినూత్నంగా నిరసన తెలిపారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని చేపట్టిన సమ్మెలో భాగంగా ఈ నిరసన తెలిపారు. సంఘం జిల్లా కార్యదర్శి సున్నపు స్వామి, మండలాధ్యక్షుడు మూన్‌సింగ్, లలిత, కవిత, స్వరూప, వినోద్ పాల్గొన్నారు.

మరమ్మతులను ప్రారంభించాలి



జక్రాన్‌పల్లి: మండలంలోని పడకల పెద్ద చెరువు కట్ట మరమ్మతు పనులను త్వరగా ప్రారంభించాలని ఇరిగేషన్ ఈఈ అశోక్ కుమార్‌కు గ్రామస్తులు విన్నవించారు. చెరువు కట్ట పనులను మంగళవారం ఈఈ పరిశీలించారు. రేపటి నుంచి పనులు ప్రారంభమవుతాయని గ్రామస్తులకు ఈఈ తెలిపారు. సర్పంచులు శ్రీనివాస్, పుప్పాల మహేశ్వర్, ఎంపీటీసీ గంగారెడ్డి, గంగాధర్ పాల్గొన్నారు.

భూకబ్జాదారులపై చర్యలు తీసుకోండి

నిజామాబాద్‌నాగారం: నగరంలోని ధర్మపురి హిల్స్‌లో స్మశానవాటికలు, శాంతినగర్‌లో డంపింగ్‌యార్డులను కబ్జా చేయడానికి చూస్తున్న భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ మైనార్టీ నాయకులు, జాతీయ అథ్లెటిక్స్‌లో బంగారు పతకం సాధించిన సయ్యద్ ఖైసర్ డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం ఆయన సమస్యను కలెక్టర్‌కు విన్నవించారు. ప్రభుత్వ భూములను రక్షించాలన్నారు.

ధాన్యం తరుగు దందాను అరికట్టాలి





సుభాష్‌నగర్: జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్న దృష్ట్యా రైస్‌మిల్లుల్లో తరుగు దందాను అరికట్టి రైతులను ఆదుకోవాలని భారతీయ జనతా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు నూతుల శ్రీనివాస్‌రెడ్డి డిమాండ్‌చేశారు. ఈమేరకు కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ఏఓ ప్రశాంత్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్‌చేశారు. అలాగే అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ ఒక ప్రకటనలో డిమాండ్‌చేశారు.

'దుర్గావాహిని వర్గ'కి ఎంపిక



సుభాష్‌నగర్: విశ్వహిందూ పరిషత్ మహిళా విభాగం దుర్గావాహిని ఆధ్వర్యంలో యువతుల కోసం ప్రత్యేకంగా ప్రతియేటా నిర్వహించే దుర్గావాహిని శౌర్య ప్రశిక్షణా వర్గకి ఇందూరు నుంచి 13 మంది యువతులు ఎంపికైనట్లు బాధ్యురాలు నాంచారి ఝాన్సీ మంగళవారం తెలిపారు. యువతులను విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్, కార్యదర్శి బోధ్ కిషన్, జిల్లా నాయకులు కత్రాజీ నరేందర్ అభినందించారు.

ప్రేమ్‌లాల్‌కు ఐకాన్ అవార్డు

నిజామాబాద్‌నాగారం: అఖిల భారత తెలుగు సాంస్కృతిక సమాఖ్య 23వ వార్షికోత్సవం సందర్భంగా జిల్లాకు చెందిన కవి, ఉపాధ్యాయుడు ప్రేమ్‌లాల్ సోమవారం రాత్రి హైదరాబాద్‌లో ఎడ్యుకేషన్ ఐకాన్ అవార్డు అందుకున్నారు. బీసీ సంక్షేమ సంఘం చైర్మన్ వకులభారం, రిటైర్డ్ ఐఏఎస్ లక్ష్మీకాంతం పాల్గొన్నారు.







నగరంలో మాట్లాడుతున్న అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్తా.. ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్.. బోర్గాం(పి)లో జెండా ఎగురవేస్తున్న నేతలు

అభివృద్ధిపై చర్చ జరగాల్సిందే!

- అర్బన్ ఎమ్మెల్యే గణేష్‌గుప్తా
- తెలంగాణపై బీజేపీ కక్షగట్టింది
- రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్
- ఘనంగా బీఆర్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవం



సిరికొండలో బీఆర్‌ఎస్ పార్టీ జెండా ఎగురవేస్తున్న పార్టీ నాయకులు

సిరికొండ/ధర్పల్లి/నిజామాబాద్‌నాగారం/మోపాల్(నిజామాబాద్‌రూరల్): 60ఏళ్లలో తెలంగాణ రాష్ట్రానికి జరిగినా అన్యాయం, 8 ఏళ్లలో జరిగిన అభివృద్ధిపై చర్చలు జరగాల్సిందేనని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్తా పేర్కొన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణపై కక్ష గట్టిందని ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ విమర్శించారు. నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో మంగళవారం బీఆర్‌ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. జిల్లాకేంద్రంతోపాటు అన్ని మండలాలు, గ్రామాల్లో పార్టీ నేతలు బీఆర్‌ఎస్ జెండాను ఆవిష్కరించి, సంబురాలు చేసుకున్నారు. ఈసందర్భంగా నిజామాబాద్‌లోని శ్రీరామా గార్డెన్‌లో బిఆర్‌ఎస్ పార్టీ ప్లీనరీ, అర్బన్ నియోజకవర్గ ప్రతినిధుల సభ జరిగింది. ఎమ్మెల్యే బిగాల హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ తల్లి విగ్రహానికి, అమరుల స్థూపాల చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ పార్టీ సైనికులు ప్రజలకి అభివృద్ధి - సంక్షేమ పథకాలు వివరించాలన్నారు. బీఆర్‌ఎస్ అంటే భారత్ రెస్క్యూ సోర్సు అని దేశానికి ఆపద వచ్చిన, కరువు వచ్చినా ఇలా ఎదైనా ఆదుకోవడానికి బీఆర్‌ఎస్ సిద్ధంగా ఉందన్నారు. మేయర్ దండు నీతూ కిరణ్, నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, మాజీ రెడ్కో చైర్మన్ అలీం, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. అలాగే భూమారెడ్డి కన్వెన్షన్ హాల్లో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ కార్యకర్తల ప్లీనరీ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పాల్గొని, మాట్లాడారు. ఎంపీ అర్వింద్ ఇచ్చిన హామీని విస్మరించి, సీఎం కేసీఆర్‌ను తిట్టడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. బీజేపీ కేవలం సోషల్ మీడియా ద్వారానే బతుకుతోందని, లేకుంటే జీవచ్ఛవంగా ఉండేదని ఎద్దేవా చేశారు.దేశంలోని ఇతర రాష్ట్రాలు తెలంగాణను మోడల్‌గా తీసుకునేలా అభివృద్ధి జరిగిందని శాసనమండలి డిప్యూటీ చైర్మన్, బీఆర్‌ఎస్ జిల్లా ఇన్‌చార్జి బండా ప్రకాశ్ ముదిరాజ్ పేర్కొన్నారు. జెడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు, జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, ఈగ సంజీవ్‌రెడ్డి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



ధర్పల్లి మండల కేంద్రంలో..



మల్కాపూర్(ఎం)లో..



పాల్దా గ్రామంలో..

చదువుతూనే ఉద్యోగం.. మంచి అవకాశం

డీఐఈవో రఘురాజ్



మాట్లాడుతున్న డీఐఈవో రఘురాజ్

నిజామాబాద్ అర్బన్ : హెచ్‌సీఎల్ టెక్ బీ ఎర్లీ కెరీర్ ప్రోగ్రాంలో చేరి, చదువుతూనే ఉపాధి పొందడం అనేది అద్భుత అవకాశమని డీఐఈవో రఘురాజ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బాలుర ప్రభుత్వ జూనియర్ కళాశాల(ఖిల్లా) ఆవరణలోని ఆడిటోరియంలో హెచ్‌సీఎల్ టెక్ బీ సంస్థ ఆధ్వర్యంలో 2022–23లో ఇంటర్ ఎంపీసీ, ఎంఈసీ పూర్తిచేసిన విద్యార్థులకు ఉద్యోగంతో పాటు ఉన్నత చదువులకు అవకాశం కోసం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సదరు సంస్థ ఇంటర్ విద్యార్థులకు ప్రతినెలా ఉపాధి అవకాశంతో పాటు ఉన్నత చదువుల కోసం సాఫ్ట్ వేర్ కంపెనీలు, బిట్స్ పిలానీ సంస్థల్లో ఉన్నత విద్యా, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. హెచ్‌సీఎల్ టెక్ బీ సంస్థ ఏరియా ప్రతినిధి రాజేష్ మాట్లాడుతూ ఇంటర్ పూర్తిచేసి టెక్నాలజీని కెరీర్‌గా ఎంచుకుని, ఉపాధి కోరుకునే వారికి ఇది గొప్ప అవకాశమని అన్నారు.

ఇతర వివరాలకు 8074065803లో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ బాలుర ప్రభుత్వ జూనియర్ కళాశాల (ఖిల్లా) ప్రిన్సిపాల్ యకీనుద్దీన్, జిల్లా కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

స్పౌజ్ బదిలీలు వెంటనే చేపట్టాలి



చిన్నారులతో కలిసి నిరసన తెలుపుతున్న టీచర్లు

సుభాష్‌నగర్: ఎస్‌జీటీ, ఎల్‌పీ, పీఈటీల స్పౌజ్ బదిలీలు వెంటనే చేపట్టాలని ప్రభుత్వ ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు మంగళవారం కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ.. జీవో 317ప్రకారం ఉపాధ్యాయ దంపతులను ఒకే జిల్లాకు కేటాయించాల్సి ఉన్నా.. సాంకేతిక కారణాల వల్ల నిలిచిపోయాయని పేర్కొన్నారు. జిల్లాలో 59మంది స్కూల్ అసిస్టెంట్లకు స్పౌజ్ బదిలీలు పూర్తయ్యాయని, ఇంకా 77 మంది బదిలీలు చేపట్టాల్సి ఉందని తెలిపారు. సరిపోయేనన్ని ఖాళీలు ఉన్నప్పటికీ ప్రభుత్వం స్పౌజ్ బదిలీలు చేపట్టకపోవడంతో 2022 జనవరి నుంచి బదిలీల కోసం నిరీక్షిస్తూనే ఉన్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే నిరసనలను ఉధృతం చేస్తామన్నారు. స్పౌజ్ ఉపాధ్యాయులు, వారి పిల్లలు, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం..

ఘనంగా రామాంజనేయ జయంతి



నిజామాబాద్ సిటీ: నగరంలోని గాజుల్‌పేట్ చక్రం గుడిలో మంగళవారం శ్రీవైష్ణవ సంఘం ఆధ్వర్యంలో రామాంజనేయ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. అర్చకులు నాగరాజాచార్య, హగ్రీవ చార్య, సేనపతిసంపత్ కుమరచార్య, వేణు గోపాలచారి, శ్రీనివాసాచార్యులు పాల్గొన్నారు.



శంకరాచార్యుల జయంతి

నిజామాబాద్ సిటీ: నగరంలోని గీత భవనంలో మంగళవారం శంకర జయంతి వేడుకలు, స్వర సౌరభం సంస్థ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అలాగే నిజామాబాద్ రూరల్ మండలం మల్లారం లింగేశ్వర గుట్ట ఆలయంలో పిట్ల కృష్ణ మహరాజ్ ఆధ్వర్యంలో శంకరాచార్యుల జయంతి వేడుకలు నిర్వహించారు. గుట్ట పరిసరాల ప్రాంతాలో కృష్ణ మహరాజ్ స్వయంగా శంకరాచార్య ఫోటో పట్టుకుని భజనలు చేశారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి



సుద్దులంలో రైతులతో మాట్లాడుతున్న భూపతిరెడ్డి..



గడ్కోల్‌లో ధాన్యాన్ని పరిశీలిస్తున్న నాయకులు

డిచ్‌పల్లి: అకాల వర్షాలకు తడిసిన వడ్లను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్‌పార్టీ రూరల్ ఇన్‌చార్జి డాక్టర్ భూపతిరెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని సుద్దులం గ్రామాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. రైతులతో మాట్లాడి పంట నష్టం వివరాలను తెలుసుకున్నారు. పంట నష్టపోయిన రైతులందరికీ ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అమృతాపూర్ గంగాధర్, నాయకులు సాయిరెడ్డి, సురేందర్‌రెడ్డి, వినోద్, శ్రీకాంత్, సురేష్, కార్యకర్తలు తదితరులున్నారు.

మోపాల్ మండలంలో..

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని తాడెం, బోర్గాం(పి), తదితర గ్రామాల్లో నేలకొరిగిన పంట పొలాలు, కల్లాలను రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షుడు కంజర భూమయ్య పరిశీలించారు. ఈసందర్భంగా భూమయ్య మాట్లాడుతూ.. రైతాంగాన్ని ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన ఆదుకోవాలన్నారు. జిల్లా కార్యదర్శి అడికే రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ మండలంలో..

సిరికొండ: మండలంలోని గడ్కోల్, రావుట్ల గ్రామాల్లో వర్షాలకు తడిచిన ధాన్యాన్ని రైతు కూలీ సంఘం బృందం మంగళవారం పరిశీలించింది. అఖిల భారత ప్రగతిశీల రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వుప్పల ప్రభాకర్ మాట్లాడుతూ.. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.యాభై వేల నష్ట పరిహారం మంజూరు చేయాలని, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు. నాయకులు దేవరాం, రామకృష్ణ, గంగాధర్, రమేష్, బాబన్న, సాయారెడ్డి, రమేష్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



వీరేశంగుప్త

నిజామాబాద్‌నాగారం: నగరంలోని వినాయక్ నగర్‌లోగల వినాయక ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా ఇరుకుల వీరేశం గుప్తా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో సభ్యులు ఆయనను ఎన్నుకున్నారు. మురికి రాములు ఫౌండర్ అధ్యక్షులు గజ్జల సుభాష్ యాద, శ్రీనివాస్, సకినాల వెంకటేష్, గంజి లక్ష్మీనారాయణ, పుల్లూరి సిద్ధిరాములు, కైలాస్ సంతోష్, రాజశేఖర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

నిజామాబాద్‌అర్బన్: గిరిరాజ్ కళాశాలకు చెందిన విద్యార్థి ఓంకార్ ఇటీవల అగ్నివీర్‌లో ఎంపికైనందున ప్రిన్సిపాల్ రాంమోహన్‌రెడ్డి మంగళవారం సన్మానించారు. అలాగే ఎన్‌సీసీ విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందించారు.

కనీస వేతనాలు అమలు చేయాలి



కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న సభ్యులు

ఖలీల్‌వాడి: మోడల్ స్కూల్ హాస్టల్ సిబ్బందికి కనీస వేతనాలు అమలు చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ అన్నారు. ప్రోగ్రెసివ్ మోడల్ స్కూల్ హాస్టల్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం వారు కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, ఏవోకు వినతి పత్రం అందించారు. సుధాకర్ మాట్లాడుతూ.. మోడల్ స్కూల్ హాస్టల్స్‌లో పనిచేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్లకు తక్షణమే జీవో నెం:60ని అమలు చేసి, నిర్దిష్ట జాబ్ చార్ట్, 8 గంటల పనివిధానం అమలు చేయాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ, మెడికల్ ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని కల్పించాలన్నారు. నాయకులు కిరణ్, ప్రశాంతి, సుజాత, స్వరూప, సుచేంద్ర, సునంద, శైలజ, శిరీష తదితరులు పాల్గొన్నారు.

మల్కాపూర్(ఏ)లో గ్రామసభ



నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం మల్కాపూర్(ఏ)లో మంగళవారం గ్రామ గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో అనేక సమస్యలు ఉండగా సర్పంచ్ శేఖర్‌గౌడ్ పట్టించుకోకపోవటంపై పలువురు నిలదీశారు. గ్రామంలో ఇళ్లు ఎవరికి లేవో సర్వే చేస్తే తెలుస్తుందని, ఇళ్లు లేనివారికి ఇళ్లు ఇప్పించాలని డిమాండ్‌చేశారు. గ్రామంలో మిగులు భూమి పేదలకే పంచాలని, గ్రామసభలో రిజర్వేషన్ పాస్ చేసి సంబంధిత అధికారులకు ఇవ్వాలని గ్రామస్తులు తెలిపారు. ఎంపీటీసీ శాంతసాయన్న, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలి



తెయూలో భాస్కర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఏబీవీపీ నాయకులు

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీలో అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ బచ్చుబోయిన శివ డిమాండ్ చేశారు. ఈమేరకు తెయూ ఏబీవీపీ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం పరిపాలనా భవనం ఎదుట అకౌంట్ సెక్షన్ ఆఫీసర్ భాస్కర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా శివ మాట్లాడుతూ.. వర్సిటీలో ఈసీ అనుమతి లేకుండా నిబంధనలకు విరుద్ధంగా కోట్లాది రూపాయలు దుబారా చేశారని, వర్సిటీకి సంబంధం లేని వ్యక్తుల పేర్లపై చెక్కులు జారీ చేసి వారి ఖాతాల్లో డబ్బులు జమచేశారని ఆరోపించారు. భాస్కర్‌కు ఇచ్చిన ప్రమోషన్‌ను రద్దు చేసి చెల్లించిన అధిక వేతనం డబ్బులను రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు నవీన్, సాయికుమార్, పవన్ రాజ్, జయంత్, మహేష్, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

యోగా శిక్షణ శిబిరం ప్రారంభం

నిజామాబాద్‌నాగారం: దయనంద్ యోగ కేంద్ర వ్యవస్థాపక అధ్యక్షులు యోగ రామచంద్రం ఆధ్వర్యంలో వేసవి ఉచిత యోగ శిక్షణ శిబిరం మంగళవారం ప్రారంభమైంది. శిబిరాన్ని బాలబాలికలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	61,550	వెండి (కిలో)	74,800
22 క్యారెట్స్	56,748	- నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	4	8	క్యాప్సికం	30	50
బెండకాయ	20	40	గాజరుగడ్డ	15	30
బీరకాయ	30	50	పచ్చిమిర్చి	35	50
దొండకాయ	20	40	దోసకాయ	10	20
బీర్నీసుకాయ	60	80	ఆలుగడ్డ	15	30
కాకరకాయ	30	50	గోబిగడ్డ	10	20
వంకాయ	15	30	గోబిపువ్వు	20	40
పాలకూర	12	24	బీట్‌రూట్	25	40
మెంతికూర	30	50	గోరు చిక్కుడు	40	60
కొత్తిమీర	35	50	చిక్కుడుకాయ	30	50
పుదీనా	30	50			

- ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)
స్క్రీన్–1– విరూపాక్ష–1.25,4.40,7.35, 10.35
స్క్రీన్–2– దసరా–1.35 7.25
ఈవిల్ డెడ్ రైజ్(ఇంగ్లీష్)–4.35 10.25
స్క్రీన్–3 – కిసి కా భాయ్ కిసి కీ జాన్ (హిందీ) 10.45, 1.40, 4.25, 7.30, 10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)
స్క్రీన్–1– కిసి కా భాయ్ కిసి కీ జాన్ (హిందీ) 10.05, 1.15, 4.25, 7.35, 10.45
స్క్రీన్–2– కిస్ కా భాయ్ కిసి కీ జాన్(హిందీ) 12.05 6.20 9.30 ; విరూపాక్ష -3.15
స్క్రీన్–3– కిస్ కా భాయ్ కిసి కీ జాన్(హిందీ) 10.40; విడుదల పార్ట్–1 -1.50
ఈవిల్ డెడ్ రైజ్(ఇంగ్లీష్) -8.10
చెంగిజ్(హిందీ)–4.55; విరూపాక్ష -10.30
స్క్రీన్–4– ఈవిల్ డెడ్ రైజ్(ఇంగ్లీష్) -11.10, 10.05 (రా); శాకుంతలం–1.30; దసరా -4.35; హలో మీరా -7.50

దేవి రావణాసుర
నటరాజ్ కిసి కా భాయ్–కిసి కీ జాన్(హిందీ)
లలితామహల్ దసరా
విజయ్ విరూపాక్ష

సంక్షిప్తం

పాకాలలో పోస్ట్ ఆఫీస్..

సిరికొండ: మండలంలోని పాకాల గ్రామంలో పోస్ట్ ఆఫీస్‌ను సర్పంచ్ కీరిబాయితో కలిసి పోస్టల్ సూపరింటెండెంట్ ఉమామహేశ్వర్ మంగళవారం ప్రారంభించారు. ఇన్‌స్పెక్టర్ వేణు, ప్రియాంక, సబ్ పోస్ట్‌మాస్టర్ నవీన్‌కుమార్, బీపీఎంలు పాల్గొన్నారు.

డాక్టర్ పుప్పాల రవీందర్‌కు సన్మానం

నిజామాబాద్‌నాగారం: నగరంలోని బాపూజీ గ్రంథాలయం కమిటీ ఆధ్వర్యంలో డాక్టరేట్ సాధించిన పుప్పాల రవీందర్‌ను మంగళవారం సత్కరించారు. సభ్యులు గంగా కిషన్, మీసాల సుధాకర్, మహిపాల్ రెడ్డి, ప్రతాప్ పాల్గొన్నారు.

జీజీ కళాశాలలో ముగిసిన క్రికెట్ టోర్నీ

నిజామాబాద్‌నాగారం: గిరిరాజ్ కళాశాల క్రీడాకారులకు సమ్మర్ క్రీడల్లో భాగంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ మంగళవారం ముగిసింది. ఫైనల్ మ్యాచ్ ఫిజికల్ సైన్సు– కామర్స్ గ్రూప్ మధ్య జరుగగా.. ఫిజికల్ సైన్సు గ్రూప్ 22 పరుగులతో తేడాతో గెలిచి, విజేతగా నిలిచింది.

బీఎస్పీలో పలువురి చేరిక



నిజామాబాద్‌నాగారం: బహుజన సమాజ్ పార్టీ అర్బన్ నియోజకవర్గంలో మంగళవారం పలువురు చేశారు. చేరికల నియోజకవర్గ ఇన్‌చార్జి నీరడి లక్ష్మణ్ వారికి కండువా కప్పి ఆహ్వానించారు.

రేవంత్ రెడ్డికి ఘనస్వాగతం పలకాలి.

ఇందల్వాయి: నిరుద్యోగ దీక్షలో పాల్గొనేందుకు నేడు ఆదిలాబాద్ వెళ్తున్న టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి ఇందల్వాయి టోల్ ప్లాజా వద్ద పార్టీ నేతలు ఘన స్వాగతం పలకాలని రూరల్ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్సీ భూపతి రెడ్డి పిలుపునిచ్చారు. మధ్యాహ్నం పార్టీ శ్రేణులు టోల్‌ప్లాజా వద్దకు చేరుకోవాలన్నారు.

కంటి వెలుగు శిబిరం ప్రారంభం



సిరికొండ: మండలంలోని మైలారం గ్రామంలో కంటివెలుగు శిబిరాన్ని సర్పంచ్ గాండ్ల రమ్య మంగళవారం ప్రారంభించారు. కమెడికల్ ఆఫీసర్ అరవింద్, ఉపసర్పంచ్ సత్యానంద్ పాల్గొన్నారు.

మలేరియా నిర్మూలనకు కృషి చేయాలి



ఇందల్వాయి: మలేరియా వ్యాధి నిర్మూలను అందరూ కృషి చేయాలని ఆరోగ్య విస్తరణ అధికారి శంకర్ పేర్కొన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ఇందల్వాయి పీహెచ్‌సీలో మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. శంకర్ మాట్లాడుతూ.. మలేరియా వ్యాధి నిర్మూలనపై ఆరోగ్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.